ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 62
శనివారం 24 ఆగస్టు 2024 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## కేఎల్ రాహుల్ రిటైర్మెంట్‌కు సిద్ధమయ్యాడా?


7

## దౌత్య మార్గాల ద్వారా రష్యా-ఉక్రెయిన్
# వివాద పరిష్కారం



ఇరు దేశాలు కలిసి సంప్రదింపులు జరపాలి

అందుకు భారత్ సహకించేందుకు సిద్ధం

ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు



కీవ్,ఆగస్ట్23 : ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇందుకోసం అన్నివిధాలా సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. యుద్ధం కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి



## నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

### 14మంది భారతీయ పర్యాటకుల మృతి

ఖాట్మండ్,ఆగస్ట్23 : నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం

మిగతా 2 లో

## తెలంగాణ ప్రభుత్వం మరో
# కీలక అడుగు

వివిధ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసే ప్రయత్నం

స్పీడ్ పేరుతో కొత్తగా కార్యాచరణకు శ్రీకారం

నేరుగా సిఎం రేవంత్ సమిక్షించేలా ప్రణాళిక



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక మిషన్ చేపట్టింది. స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) పేరుతో కొత్త కార్యాచరణ రూపొందించింది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19ప్రాజెక్టులు, పనులను స్పీడ్ పరిధిలోకి తెచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని స్వయంగా పర్యవేక్షిస్తారు.

హైదరాబాద్,ఆగస్ట్23 : పనులతీరు, పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్ధవంతంగా పూర్తి చేయాలనేది స్పీడ్ ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన

మిగతా 2 లో

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం

గతంలో నిర్వహించిన అనుభవం ఉంది

కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సిఎం రేవంత్


2



## సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

తుంగతుర్తి ఘటనలో పోలీసుల అత్యుత్సాహం

జర్నలిస్టులను కూడా వదలడం లేదు

రుణమాఫీ చారాణ వంతు కూడా కాలే

డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

తమ సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరితే స్పందించలేదన్నారు. రుణమాఫీపై వాస్తవాలను బయటపెడుతున్నందుకు దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. కేటీఆర్‌తో పాటు పలువురు భారాస నాయకులు డీజీపీని కలిశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫిర్యాదు చేశారు.

హైదరాబాద్,ఆగస్ట్23 : గురువారం తిరుమలగిరిలో భారాస ధర్నా శిబిరంపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. శిబిరాన్ని పోలీసులే తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో బాంబుల సంస్కృతి మళ్లీ వచ్చిందని డీజీపీకి చెప్పారు. అనంతరం మీడియాతో

మిగతా 2 లో

## రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతికిచ్చిన బిఆర్ఎస్

కట్టడాలకు గత ప్రభుత్వందే బాధ్యత

ఎమ్మెల్సీ కోదండరాం ఘాటు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్ 23 : రైతులను కొందరు రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతిలో పెట్టి పోయిందని

మిగతా 2 లో



## రుణమాఫీలో సమస్యల పరిష్కారం

క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ

అందుబాటులోకి ప్రత్యేకంగా మొబైల్ యాప్

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్23 : రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటులోకి

మిగతా 2 లో



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
24 ఆగస్టు
2024






# దౌత్య మార్గాల ద్వారా రష్యా-ఉక్రెయిన్ వివాద పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి**

నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాల మధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించినట్లు పేర్కొంది. మోదీ ఉక్రెయిన్ పర్యటన చరిత్రాత్మకమన్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఇక్కడ సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు జెలెన్స్కీకి మోదీ స్పష్టం చేశారని అన్నారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార, ఇంధన భద్రతతో పాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారని అన్నారు. మరోవైపు, గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యాన్ని కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరినట్లు చెప్పారు. 'సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరముందనే భారత్ అభిప్రాయమని' విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురు నేతలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడి పుతిన్‌తో జులైలో మోదీ జరిపిన చర్చల వివరాలను జెలెన్స్కీకి వివరించారని అన్నారు. జెలెన్స్కీతో భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారని, ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడుకున్నట్లు తెలిపింది.



# సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు చారాణా కూడా రుణమాఫీ కూడా చేయలేదు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. భవిష్యత్‌లో చర్యకు ప్రతిచర్య ఉంటుందని కేటీఆర్ అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే.. చలో ఢిల్లీ కాదు.. చలో పల్లె చేపట్టాలని సవాల్ విసిరారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. రుణమాఫీ కాక లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా హస్తిన యాత్రలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటి కాదు.. రెండుకాదు.. ఎనిమిది నెలల్లో.. ఏకంగా 20 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా..? రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా..? అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో అన్నీ గాలి మాటలు చెప్పారు.. గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారు.. మీ యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి..? అని కేటీఆర్ విమర్శించారు. అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. రైతుల తండ్లాట తీర్చేదెవరు.. రుణమాఫీ పూర్తి చేసెదెవరు..?? అధిష్టానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప..అన్నం పెట్టే రైతుల తిప్పల గురించి ఆలోచించే తీరిక లేదా..అని ప్రశ్నించారు. రైతులకేమో మాయమాటలు.. ఢిల్లీ పెద్దలకు మాత్రం మూటలా..20 సార్లు చేపట్టిన ఢిల్లీ యాత్రలతో తెలంగాణకు దక్కింది.. గుండుసున్నా. ఓవైపు డెంగీ మరణాలు.. మరోవైపు పెరుగుతున్న నేరాలు.. ఇంకోవైపు అన్నదాతల ఆందోళనలు.. గాడితప్పిన పాలనతో.. రాష్ట్రమంతా అట్టుడుకుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది.. ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీల్లో.. రాష్ట్రాన్ని గాలికొదిలేసి.. అన్నదాతలను అరిగోస పెట్టి.. హైకమాండ్ ఆశీస్సుల కోసం ప్రతిక్షణం పాకులాడితే.. తెలంగాణ సమాజమే ఏదోరోజు కుర్చీ లాగేయడం తథ్యం అని కేటీఆర్ హెచ్చరించారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీవ్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే తుంగతుర్తి రైతులపై, సీఎం రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై డీజీపీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్‌లపై దాడి జరిగిన విషయం విదితమే. దోషులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు కూడా డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. బాధిత జర్నలిస్టులు శుక్రవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు.

# నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

**మొదటి పేజీ తరువాయి**

సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

# రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

**మొదటి పేజీ తరువాయి**

విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని... కొన్ని టెక్నికల్ ఇబ్బందులతో కొందరికి రుణమాఫీ కాలేదని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కట్టడాలకు గత ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇచ్చారంటే బీఆర్ఎస్ నాయకుల వద్ద సమాధానం లేదని అన్నారు. హైడ్రా విషయంలో తమకి మినహాయింపు ఇవ్వమని బీఆర్ఎస్ నేతలు కోరడం విచిత్రంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం చెరువులను నాశనం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించలేదని అన్నారు. తనకు ఎమ్మెల్సీ రావడం ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపుగా చూస్తున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. రాజీవ్ విగ్రహం విషయంలో కత్తులు దుయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారులు అని బయటకి వచ్చేవాళ్లు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెడుతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. తాత్సారం చేయకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తే అభ్యతరం ఉండదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అభ్యంతరమా? అని అన్నారు. తెలంగాణలోనే రైతులకు ఇచ్చే రుణాలు తక్కువే అని చెప్పారు. జనాలకి దూరం అవుతానని సెక్యూరిటీ వద్దు అన్నానని కోదండరాం వెల్లడించారు.తనను లోక్ సభకు పోటీ చేయమని కేసీఆర్ అడిగారు. తాను నో చెప్పానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి సహకరిస్తామని కేసీఆర్‌కి చెప్పానని, ఆయన పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని అన్నారు.

# రుణమాఫీలో సమస్యల పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి**

తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.2లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధి కారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322అకౌంట్లు సరి చేసినట్లు మంత్రి వెల్లడించారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసే మొత్తాలను అన్నదాతలకు అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రెన్యువల్ అయిన ఖాతాలకు సొమ్మును తిరిగి చెల్లించేలా, మాఫీ అయిన అకౌంట్లకు సంబంధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.

# అనిల్ అంబానీపై సెబీ వేటు

## సెబీ రూ.25 కోట్ల జరిమానా

## మరో 24 సంస్థలపైనా నిషేధం

ముంబై,ఆగస్ట్ 23 : ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ÷నాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్ఎఫ్ఎల్ నిధులను మళ్లించారని సెబీ తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్ఎఫ్‌హెచ్ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా లేదా మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబీ తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించటంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్ఎఫ్‌హెచ్ఎల్ దివాలా తీసి ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణాళికకు వెళ్లాల్సివచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. ఉదాహరణకు 2018లో కంపెనీ షేరు ధర రూ.59.60 వద్ద ఉందని తెలిపింది. 2020 నాటికి కంపెనీ మోసం బయటకు రావడం, నిధులు అడుగంటిపోవటంతో షేరు విలువ రూ.0.75కు పడిపోయినట్లు గుర్తుచేసింది. ఇప్పటికీ తొమ్మిది లక్షల మంది వాటాదారులు నష్టాలతో కొనసాగుతున్నారని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబీ భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపై చర్యలు తీసుకుంది. 2022లోనూ సెబీ వీరందరిపై నిషేధం విధించడం గమనార్హం.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు

**మొదటి పేజీ తరువాయి**

మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలు అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ తీసుకోనుంది. స్పీడ్ కింద చేర్చిన పనుల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి నెలకోసారి సమీక్ష నిర్వహిస్తారు. దీని వల్ల ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది. పట్టణాలు సహా అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమం తప్పకుండా పనితీరు సమీక్షించుకుని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ఆన్‌లైన్ పోర్టల్ రూపొందిస్తుంది. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్ డేట్ డేటాను అందులో పొందుపరచాలి. ఏ గడువులోగా ఎంత పని జరుగు తుందనే నిర్ణీత కాల వ్యవధిని ఆయా విభాగాలు ఆన్ పైన్ పోర్టల్లో అప్డేట్ చేయాలి. ఎప్పటివరకు ఏయే పనులు పూర్తవుతాయనే అంచనాలను సైతం పోర్టల్‌లో ఉంచాలి. స్పీడ్ ప్రోగ్రామ్‌లోని 19 ప్రాజెక్టులు వివరాలు ఇలావున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్,శాటిలైట్ టౌన్ల అభివృద్ధి, మెట్రో రైలు విస్తరణ, జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరణ, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు,ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం, మహిళా శక్తి పథకం అమలు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం,రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి, ఐటీఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, కొత్త ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం, 15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు ఏర్పాటు, హెల్త్ టూరిజం ప్రమోషన్, ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్, టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం, యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు వంటివి ఉన్నాయి. వీటిపై నిరంతరం సమీక్ష చేస్తూ పనులను పరిగెత్తించేందుకు చర్యలు తీసుకుంటారు. సిఎం నేరుగా స్పీడ్ పరిధిలోని పనులను సమీక్షించడం ద్వారా త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు.

### ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
24 ఆగస్టు
2024





# బోడుప్పల్ లోటస్ ల్యాప్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార మహోత్సవం





బోడుప్పల్, రోమింగ్ న్యూస్: బోడుప్పల్ లోని లోటస్ లాప్ పాఠశాలలో శుక్రవారం నాడు లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి నాయకుల ఎన్నిక స్కూల్ క్యాబినెట్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ప్రముఖ విద్యావేత్త ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు, విద్యారత్న, లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యతోపాటు దేశానికి సరైన నాయకత్వం అందించినప్పుడే విద్యాలయాల లక్ష్యం నెరవేరుతుందని తెలియజేశారు. దేశంలో రాజకీయం కలుషితం అయిపోయిందని అలాంటి కలుషితాన్ని స్వచ్ఛంగా మార్చాలంటే పరిణీతి పొందిన విద్యార్థి నాయకులతోనే సాధ్యమని గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకే లోటస్లాప్ విద్యాసంస్థ ఒక విద్యకే కాకుండా విలువలు సంస్కృతి సంప్రదాయాలు పర్యావరణం సమయపాలన పట్ల ప్రతి విద్యార్థి బాధ్యత కృతజ్ఞత కలిగి ఉండేలా తయారు చేస్తున్నామని తెలియ చేశారు. అక్షర జ్ఞానం కేవలం సంపాదనకు మాత్రమే కాకుండా అదే విలువలతో కూడిన అక్షర జ్ఞానం సమాజం యొక్క గతిని మారుస్తుందన్నారు. గత రెండు దశాబ్దాలుగా లోటస్ ల్యాబ్ సంస్థ రకమైన విద్యార్థులను సృష్టిస్తుందన్నారు. విద్య నాయకత్వం ముళ్ళ కిరీటం లాంటిదని ఈ పదవిని గౌరవంగా భావించి సునాయాసం చేసుకుంటే రాబోవు కాలంలో మరిన్ని రాజకీయ నాయకులుగా మారి రాజకీయ రంగాన్ని ప్రక్షాళన చేసే అవకాశం ఉంటుందన్నారు.

మరియు విద్యార్థి నాయకత్వం అంటే తన తోటి విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చే గొప్ప బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన విద్యార్థుల యొక్క ప్రసంగాలు ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నాగలక్ష్మి పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మాస్టర్ అరుణ్ రెడ్డి హెడ్ బాయ్, కుమారి హర్షిత హెడ్ గర్ల్ డిప్యూటీ హెడ్ బాయ్ ఏ సాత్విక్ డిప్యూటీ హెడ్ గర్ల్ ధృతి రెడ్హౌస్ కెప్టెన్ మాస్టర్ రెడ్ హౌస్ వైస్ కెప్టెన్ కుమారి హర్షిని బ్లూ హౌస్ కెప్టెన్ కుమారి కే వైష్ణవి బ్లూ హౌస్ వైస్ కెప్టెన్ మాస్టర్ వైభవ్ గ్రీన్ హౌస్ కెప్టెన్ కుమారి గ్రీన్ హౌస్ వైస్ కెప్టెన్ కుమారి బి శివ నందిని ఎల్లో హౌస్ కెప్టెన్ మాస్టర్ జై హరి సింగ్ ఎల్లో హౌస్ వైస్ కెప్టెన్ మాస్టర్ స్పోర్ట్స్ కెప్టెన్ కుమారి బీ వర్షిని వైస్ కెప్టెన్ మాస్టర్ రణవీర్ స్వచ్ఛభారత్ కెప్టెన్ కుమార్ రెడ్డి తేజస్విని స్వచ్ఛభారత్ వైస్ కెప్టెన్ మాస్టర్ మరియు కల్చరల్ క్లబ్ మెంబెర్ గా కుమారి రాధిక చౌదరి తదితరులు విద్యార్థి నాయకులుగా ఎన్నుకోబడ్డారు.






# హైకోర్టు చరిత్రలో రికార్డు

## ఒకే రోజు 185 పిటిషన్లు సాల్వ్ చేసిన జస్టిస్ శ్రవణ్




జనగామ, ఆగస్టు 23: (రోమింగ్ న్యూస్) : తరతరాలుగా కోర్టులలో కేసులు పెండింగ్లో ఉండటం మనం చూస్తున్నాం చిన్న, పెద్ద ఇలా అనేక కేసుల్లో నెలల తరబడి కేసులు వాయిదా వేస్తూ ఏళ్ల తరబడి ముద్దాయిలను కోర్టుల చుట్టూ తిప్పుకోవడం సర్వ సాధారణంగా జరుగుతున్న విషయం. ఈ క్రమంలో ఒక కొత్త కొరవడిని సృష్టిస్తూ హైకోర్టు చరిత్రలో శుక్రవారం ఒకే ఒక్క రోజు ఏకంగా 185 పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ గారు పరిష్కరించి రికార్డ్ సృష్టించారు . వీటిలో అత్యధికంగా రెవెన్యూకు సంబంధించిన రిజిస్ట్రేషన్ వివాదాలు, రెవెన్యూ పరిపాలనా వ్యవహారాలకు చెందినవి, ఇతరత్రా అనేక కేసులు ఉన్నాయి. తెలంగాణ హైకోర్టులో సుమారు 2.43 లక్షల కేసుల దాకా పెండింగ్ ఉంటే,వాటిలో 30 ఏళ్లకుపైబడి 2 వేలు, 20 నుంచి 30 ఏళ్లలోపు కేసులు 3 వేలు, 10 నుంచి 20 ఏళ్ల మధ్య కాలంలోని 32 వేలున్నాయి. పదేళ్లకు పైబడిన పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకునే క్రమంలో న్యాయమూర్తి ఒకే రోజు ఏకంగా 185 కేసుల్ని పరిష్కరించి కొత్త రికార్డు నమోదు చేసి ఇతర న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తున్నారు అని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు . ఇది చాలా మంచి పరిణామం అని జలుపట్ల ప్రజలలో న్యాయవ్యవస్థ పై సన్నగిల్లుతున్న గౌరవం కాపాడబడుతుందని పలువురు సీనియర్ న్యాయవాదులు తమ అభిప్రాయాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కీలకమైన ఆర్థిక, నేర సంబంధమైన కేసుల్లో కూడా తక్షణమే నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ కఠిన నిర్ణయాలు తీసుకుంటూ వెంట వెంటనే తీర్పును వెలువరించాలని అప్పుడే తప్పులు చేస్తూ పలుకుబడితో ఆర్థిక బలంతో తప్పించుకొని తిరగవచ్చు అని విర్రవీగే వారి గుండెల్లో రైళ్లు పరిగెడతాయని ప్రజలు అంటున్నారు. జిల్లా కోర్టుల్లో కూడా కేసులను సత్వరమే పరిష్కరిస్తూ ఈ విషయంలో హైకోర్టు జస్టిస్ శ్రవణ్ కుమార్ గారిని ప్రతి ఒక్కరు అనుకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

# భార్యతో గొడవపడి భర్త ఎక్కడికి వెళ్లాడో??

## ఆచూకీ చెప్పండి అంటూ అభ్యర్థిస్తున్న కుటుంబ సభ్యులు



జనగామ, ఆగస్టు 23 (రోమింగ్ న్యూస్) : భార్యాభర్తలు గొడవపడి భార్య ఏదో అన్నది అన్న మనోస్తావంతో భర్త ఇల్లు వదిలి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామానికి చెందిన మెరుగు ఆంజనేయులు (47 సంవత్సరాలు) వ్యవసాయం చేసుకుంటూ ఆర్థిక ఇబ్బందులతో తన అమ్మానాన్నలు గొడవపడి నాన్న మెరుగు ఆంజనేయులు ఇంట్లో నుండి ఇక్కడికి చెప్పకుండా వెళ్ళిపోయాడని ఆయన కొడుకు సంతోష్ జనగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆంజనేయులు ఇంట్లో నుండి వెళ్లిపోయే అప్పుడు బ్లూ కలర్ చెక్స్ లుంగీ, చిలకపచ్చ రంగు షర్ట్ ధరించినట్లు, సెల్ ఫోన్ కూడా ఇంట్లోనే వదిలి వెళ్ళినట్టు పేర్కొన్నాడు. ఎంత వెతికినా జాడ తెలవలేదు అని, ఇంటికి రాలేదు కాబట్టి కాబట్టి ఆయన ఆచూకీ తెలిసినవారు జనగామ పోలీస్ వారికి తెలియజేయాలని ఆయన కొడుకు వేడుకుంటున్నాడు. భార్యాభర్తలు గొడవ పడడం సహజమే అయినప్పటికీ ఆర్థిక పరిస్థితులు ఎంత కష్టంగా ఉన్నప్పటికీ ఎదుటివారి మనసు గాయం అయ్యేలా తీవ్రమైన పదజాలంతో మాట్లాడుకోవడం దూషించుకోవడం సమంజసం కాదు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు నోటిని అదుపులో పెట్టుకుంటూ విజ్ఞతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ప్రతి విషయంలో కోపం, ప్రతీకార ధోరణి సర్వసాధారణంగా మారుతున్న ప్రస్తుత కాలంలో మనుషులలో మానవ విలువలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరము గుర్తించాలి. సంబంధాలు తెగిపోయిన తరువాత బాధపడే కంటే ఉన్న సంబంధాలను కాపాడుకోవడంలో మెలకువతో ప్రవర్తించాల్సిన బాధ్యతను మనం గ్రహించాలి . ఆవేశంతో ఇంటి నుండి వెళ్లిపోయిన ఆంజనేయులు తిరిగి వస్తారని ఆయన ఆచూకీ లభిస్తుందని మనం ఆశిద్దాం.

# నోట్లు వెదజల్లి రీల్స్

## పోలీసుల అదుపులో హర్ష

హైదరాబాద్,ఆగస్ట్ 23 : సోషల్ మీడియాలో కొందరి విపరీత ధోరణి సమాజంలో ఇతరులకు తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది..! ఇందుకు యూట్యూబర్ హర్ష అనే యువకుడి ఘటనే ఉదాహరణ. ఫేమస్ కావడం కోసం డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ.. దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాడు. వీడియో వైరల్ కావడం అటుంచితే.. హర్షనే వైరల్ అయిపోయాడు. హర్షను కూకట్‌పల్లి పోలీసులు శుక్రవారం సాయంత్రం అదుపులోనికి తీసుకుని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇలాంటి పిచ్చి వీడియోలు చేస్తూ.. పబ్లిసిటీ కోసం పాకులాడే వారికి పోలీసులు శుక్రవారం స్టాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు. వైరల్ కావడం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లకు పోలీసులు సూచించారు. రీల్స్ కోసం సమాజానికి ఇబ్బంది కలిగేలా దుశ్చర్యలు, పిచ్చి చేష్టలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఖాకీలు హెచ్చరించారు. ఇలాంటి వారిపై కేసులతో చట్టాలు స్వాగతం పలుకుతాయని, జాగ్రత్త అంటూ హెచ్చరించారు. యూట్యూబర్ మహాదేవ్‌పై పలు సెక్షన్ల కింద కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో పాపులార్ కావడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో కొందరు పైత్యం ప్రదర్శిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిగా రీల్స్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు

గురిచేస్తున్నారు. యూట్యూబర్ హర్ష కూడా పిచ్చి రీల్ ఒకటి చేసి రెచ్చిపోయాడు. కూకట్‌పల్లిలో డబ్బులను గాల్లోకి ఎగిరేసి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అక్కడున్న కొంతమంది డబ్బులను తీసుకోవడానికి ఎగబడ్డారు. ఒక్కసారిగా జనం పోగవడంతో రోడ్లపై వెళ్తున్న వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అతను తీసిన వీడియోలు సోషల్ మీడియాలో పెట్టాడు. వీడియోలు వైరల్ అయ్యాయి. అది కాస్త సైబరాబాద్ పోలీసుల దృష్టికి వెళ్లడంతో రక్షక భటులే రంగంలోకి దిగారు. అతనిపై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. హర్ష ఒక్కడే కాదు. ఇలాంటి వారు హద్దులు దాటుతూ తమ పైత్యాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రదర్శిస్తున్నారు. వారిని అడ్డుకోవడానికి పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా లాభం లేకుండా పోతోంది. ఇలాంటి వ్యక్తులకు కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల వింత చేష్టలు కొంతమేర తగ్గుతాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# మూగజీవాల సంరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం

## పశువులకు వ్యాధులు సోకితే సరైన చర్యలు లేవు

## సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్ 23 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లేఖ రాశారు. వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయమని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ కూడా సీఎం వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకితే తగిన వైద్యం అందించేందుకు ప్రభుత్వ పశు వైద్యశాలల్లో మందులు లేని దుస్థితి నెలకొందని అన్నారు. ఎమ్జ్గ్ర÷న్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్, విటమిన్స్, యాంటీ బయాటిక్స్ వంటి అన్ని రకాల మందుల సరఫరా 9 నెలలుగా నిలిచిపోయిందని అన్నారు. పాలిచ్చే జీవులకు పొదుగు వాపు, గాలి కుంటు వ్యాధులు సోకితే ఒక్కో మూగ జీవిపై పాడి రైతులు రెండు వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ఇది వారికి అదనపు ఆర్థిక భారమవుతుందని చెప్పారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందని చెప్పారు. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయని అన్నారు. రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయన్నారు. వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు కోరారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయి. దీంతో రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. పశువైద్యశాలల్లో మందులు లేకపోవడంతో మూగజీవాలకు చికిత్స అందించలేక పోతున్నామని, తప్పనిసరి పరిస్థితిలో మందుల చిట్టీ రాసి బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యం పాలైన మూగజీవాల వద్దకే వైద్య

సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను 1962 నెంబర్ తో పశువైద్య సంచార వాహనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. దీనిపై ప్రశంసలు కురిపించిన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని సూచించింది. అంతటి గొప్ప కార్యక్రమ నిర్వహణను మీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. సంచార వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారిపోతున్నది. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మీరు గాని, ఉన్నతాధికారులు గానీ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణ పట్ల మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తున్నది. ఇప్పటికే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అటకెక్కించారు, చేపల పంపిణీని ఆలస్యం చేస్తున్నారు. ఇప్పుడు మందులు సరఫరా చెయ్యక మూగజీవాల మరణాలకు కారణమవుతున్నారు. వానాకాలంలో వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు.

# నల్లగొండ జిల్లాలో దారుణం

## వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతె కుర్చీలోనే మహిళ ప్రసవం

నల్లగొండ,ఆగస్ట్ 23 : నల్లగొండ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యంతో కుర్చీలోనే ఓ మహిళ ప్రసవించిన అమానవీయ ఘటన జిల్లా ప్రభుత్వ దదవాఖానలో చోటు చేసుకుంది. జిల్లాలోని నేరడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన గర్భిణి నల్లవెల్లి అశ్విని గురువారం రాత్రి పురిటినొప్పులతో జిల్లాలోని దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు వెళ్లారు. అక్కడ డాక్టర్లు లేరని.. నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని అక్కడి సిబ్బంది పంపించారు. దేవరకొండ నుంచి అంబులెన్స్‌లో నల్గొండ జిల్లా దవాఖానకు చేరుకున్నారు. ఇక్కడికి ఎందుకు వచ్చారని హాస్పిటల్ సిబ్బంది వారిని ప్రశ్నించారు. మూడో కాన్పు దేవరకొండలో చేయించక ఇక్కడి దాక రావడం ఏంటంటూ అసహనం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఈ క్రమంలో అశ్వినిని బయట కుర్చీలోనే కూర్చోబెట్టారు నర్సులు. నొప్పులు వస్తున్నాయి అని చెప్పినప్పటికి ఎవరు పట్టించుకోలేదు. తీవ్ర నొప్పులతో బాధ పడుతూ అశ్విని కుర్చీలోనే డెలివరీ అయింది. కుర్చీ కింద తీవ్ర రక్త స్రావం కావడంతో అప్పుడు హాస్పిటల్ సిబ్బంది వచ్చి హడావుడి చేస్తూ పేషెంట్ పైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరువాత లోపలికి తీసుకెళ్లారు. ప్రస్తుతం తల్లిబిడ్డ క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ దారుణంపై అక్కడే ఉన్న ఇతర రోగుల బంధువులు, ఇతరులు వైద్యులు, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి మరెవ్వరికి రాకూడదని, నిర్లక్ష్యం చేసిన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి భర్త ఆంజనేయులు డిమాండ్ చేశారు. డ్యూటీలో ఉన్న డాక్టర్, నర్సులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణ చందర్ హుటాహుటిగా హాస్పిటల్‌కు తరలి వచ్చారు. ఘటనపై వివరాలు సేకరించారు. బాధ్యులపై చర్యల కోసం నివేదికను ఉన్నతధికారులకు అందజేస్తానని తెలిపారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత నల్గొండ ఎంసీహెచ్‌లో చేరిన వెంటనే బెడ్, ఇతర సౌకర్యాలు కల్పించకపోవడంతో కుర్చీలోనే కూర్చుని ఉంది. ఆ సమయంలోనే పురిటి నొప్పులు వచ్చి మగశిశువుకు జన్మనిచ్చింది. గమనించిన సిబ్బంది ఆమెను వార్డులోకి తీసుకెళ్లి చికిత్స అందించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
24 ఆగస్టు
2024



# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్

**మల్లికార్జున ఖర్గే, రాహుల్, కేసి వేణుగోపాల్‌తో భేటీ**
**మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ ఎంపికపై చర్చించినట్లు సమాచారం**



న్యూఢిల్లీ,ఆగస్ట్23(ఆర్ఎన్ఎ):ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. నూతన పీసీసీ ఎంపిక, క్యాబినెట్ విస్తరణ, వరంగల్లో సభ నిర్వహించే అంశాలపై రాహుల్ గాంధీతో నేతల చర్చించినట్లు తెలుస్తోంది. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతల్లో ఒకరికి పీసీసీ పదవి దక్కే అవకాశం ఉంది. అలాగే క్యాబినెట్ విస్తరణలో పలు సామాజిక వర్గాలను తీసుకునే అంశంపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ నెలలోనే వరంగలలో సభ పెట్టే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సభకు రాహుల్ గాంధీ రావాలని నేతలు కోరనున్నారు. సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరుతో షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఎస్సీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్.. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్.. బీసీ సామాజిక వర్గం నుంచి మధు యాష్కీ పీసీసీ చీఫ్ రేసులోకి వచ్చారు. మరి వీరిలో ఎవరికి పదవి దక్కుతుందో చూడాలి. దాదాపుగా నేడు అధిష్టానం ఖరారు చేస్తుందని అంతా భావిస్తున్నారు.అలాగే కేబినెట్ విస్తరణపై కూడా అధిష్టానంతో చర్చిస్తున్న నేపథ్యంలో... తాజాగా మంత్రి మండలిలోకి మరో నలుగురిని తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారి జాబితా అయితే చాలా పెద్దగానే ఉంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలునాయక్, రామచంద్రనాయక్ తదితరులున్నారు. కొత్తగా కోదండరామ్ ఎమ్మెల్సీ కావడంతో ఆయనకు కూడా అవకాశం ఉందని అంటున్నారు.

## హత్యాచార నిందితుడు రాయ్‌కు కస్టడీ

### 14 రోజుల స్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశం

కోల్‌కతా,ఆగస్ట్ 23 : వైద్య విద్యార్థినిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు నిందితుడిని భారీ భద్రత మధ్య సీల్దా సివిల్ అండ్ క్రిమినల్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం సంజయ్‌రాయ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో.. పోలీసులు అతడిని జైలుకు తరలించనున్నారు. అలాగే, సంజయ్ రాయ్‌కు పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరుచేసింది.పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో ఇటీవల వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెపై జరిగిన ఈ దారుణం, ఆస్పత్రిపై దాడి ఘటనల నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం తీరుపైనా విమర్శలు వచ్చాయి. మరోవైపు, ఈ దారుణం జరిగిన రోజు డ్యూటీలో ఉన్న ఆర్జీ కర్ ఆస్పత్రి, వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను సీబీఐ విచారించింది. ఈ విచారణలో సందీప్ ఘోష్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనకు లై-డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు సీబీఐకి కోర్టు అనుమతి మంజూరు చేసింది.

## కోల్‌కతా హత్యాచార ఘటనతో భయం

### హాస్టళ్లు వదిలి వెళ్తడంలో ఆస్పత్రి ఖాళీ

కోల్‌కతా,ఆగస్ట్ 23 : కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లుగా సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఆగస్టు 9 తర్వాత చాలామంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలినవారు కూడా క్యాంపస్‌ను వదిలివెళ్లారు. ప్రస్తుతం 17మందిమి మాత్రమే ఉన్నాం.. మాకూ భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సివస్తోంది. నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రతగా అనిపిస్తోందని అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం, ఔట్ పేషంట్ విభాగాలతో (ఓపీడీ)పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఘటన జరిగిన సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు ఆరోపించారు. నగర పోలీస్ కమిషనర్ వినీత్‌కుమార్ గోయల్ సైతం తమవైపూ లోపాలున్నాయని మరుసటి రోజు అంగీకరించారు.

## రుణమాఫీపై కావాలనే బిఆర్ఎస్ యాగీ

**గతంలో లాగా అప్పులు చేసి పెట్టడం లేదు**

**కెసిఆర్ ప్రభుత్వంలా మోసం చేయట్లేదు**

**తన ఫామ్‌హౌజ్ అక్రమమైతే కూల్చేయవచ్చు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

హైదరాబాద్,ఆగస్ట్ 23 : ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. మేం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రజలకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయి. మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తాం. గత కేసీఆర్ ప్రభుత్వంలా మేం మోసం చేయట్లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండుసార్లు మోసం చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారు. చేసిన మంచి పనిని కూడా మేం ప్రచారం చేసుకోలేదు. గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.42 లక్షల దరఖాస్తులు మాత్రమే సరిగా ఉన్నట్లు గుర్తించాం. తప్పులు సవరించి మరో 7 లక్షల మందికిపైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నాం. ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ లబ్దిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. దరఖాస్తుల్లో తప్పులు సవరించే పక్రియ నిరంతరం కొనసాగుతుంది. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్నవారి ఖాతాల్లో నిధులు వేయలేదు. రూ.2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లించాలని రైతులకు సూచించాం. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని మేం పదే పదే చెప్పాం. దానిని దృష్టిలో ఉంచుకొని భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి.. కొత్త ఆర్వోఆర్ తీసుకొస్తున్నాం. తెలంగాణ ఆర్వోఆర్.. దేశానికే మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. హైడ్రాను మంచి ఉద్దేశంతోనే తెచ్చాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించేది లేదు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నాం. అవన్నీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలు. హిమాయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నా ఫామ్‌హౌజ్ ఉందని భారాస మీడియా బురద జల్లుతోంది. కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ చేస్తున్నా.. నా ఇల్లు అక్రమంగా ఉంటే.. వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా. మా అధికారులకు బదులు మీరే వెళ్లి కొలవండి. అక్రమం అని తేలితే.. కూల్చేయండని పొంగులేటి అన్నారు.



## ప్రజావాణికి పెరుగుతున్న సందర్శకులు

### కొత్తగా 1150 దరఖాస్తులు రాక



హైదరాబాద్,ఆగస్ట్ 23 : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1150 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610, విద్యుత్ శాఖ, సింగరేణి కి సంబంధించి 115, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 85, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## అన్నమయ్య బాధితులను ఆదుకుంటాం

### బాధితులకు డిప్యూటి సిఎం పవన్ హామీ

కడప,ఆగస్ట్ 23 : అన్నమయ్య ప్రాజెక్టుతో సర్వం కోల్పోయిన వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. రైల్వేకోడూరు పర్యటన ముగించుకొని రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామానికి చేరుకున్న పవన్.. అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభలో బాధితులతో మాట్లాడారు. మూడేళ్ల కిందట అన్నమయ్య డ్యాం తెగిపోయి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినా ఇంతవరకు పునరావాసం కల్పించలేదని బాధితులు పవన్ ఎదుట మొరపెట్టు కున్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల కమిటీ మరోసారి వరద గ్రామాల్లో పర్యటిస్తుందని పవన్ తెలిపారు. వరద బాధితులు తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైకాపా స్థానిక ఎమ్మెల్యే 300 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ప్రజలు ఫిర్యాదు చేయగా.. విచారణలో అన్ని అక్రమాలు వెలికి తీసి దోషులను చట్టప్రకారం శిక్షిస్తామన్నారు.

## కాశ్మీర్ ఎన్నికల్లో పొత్తు పొడుపు

### కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌ల సీట్ల షేరింగ్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఫరూక్ అబ్దుల్లా సారథ్యంలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్పా పార్టీ మధ్య పొత్తు అవగాహన కుదిరింది. ఇందులో భాగంగా సె ప్టెంబర్ 18న 24 స్థానాలకు జరిగే తొలివిడత ఎన్నికల్లో 13 స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్, 10 స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో సీపీఎం పోటీ చేయనున్నాయి. 24 సీట్లలో 16 సీట్లు కశ్మీర్‌లో ఉండగా, 8 సీట్లు జమ్మూలో ఉన్నాయి. ఫరూక్ అబ్దుల్లా నివాసంలో ఆయనతో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమావేశమయ్యారు. అనంతరం సీట్ల షేరింగ్‌పై తాజా ప్రకటన వెలువడింది. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 12 కీలక హామీలు ఉన్నాయి. వాటిలో 370 అధికరణ పునరుద్ధరణ, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించడం, 2000లో అప్పటి అసెంబ్లీలో ఆమోదించిన అటానమీ రిజల్యూషన్ అమలు వంటివి ఉన్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పొత్తు ప్రకటనను సీపీఎం నేత తరిగామి స్వాగతించారు. 2019లో 370వ అధికరణను రద్దు చేయడం,రాష్టాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో తలెత్తిన పరిస్థితులు, ఎదురవతున్న సవాళ్ల నేపథ్యంలో ఎన్నికల ముందు పొత్తు అనివార్యమని అన్నారు. జమ్మూకశ్మీర్ ప్రజల భావేద్వోగాలకు అనుగుణంగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు 'ఇండియా' కూటమి తొలి ప్రాధాన్యత ఇస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. జమ్మూకశ్మీర్, లఢక్ ప్రాంత వాసులు తమ ప్రజాస్వామిక హక్కులను తిరిగి పొందేలా చేయడమే తమ పార్టీ ఉద్దేశ్యమని అన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం, డిప్యూటి సిఎంల భేటీ

***కర్నాటక ముడా సంక్షోభంపై నేతల చర్చలు***

***గవర్నర్ తీరుపై మండిపడ్డ డికె శివకుమార్***

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : కర్నాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీతో శుక్రవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆ పార్టీ ఎంపీ రణ్‌దీప్ సుర్జేవాలా కూడా పాల్గొన్నారు. ముడా స్కామ్‌లో సీఎం సిద్ధరామయ్య విచారణకు కర్నాటక గవర్నర్ అనుమతించిన క్రమంలో నెలకొన్న పరిణామాలపై పార్టీ అగ్రనేతలతో కర్నాటక సీఎం, డిప్యూటీ సీఎంలు చర్చించినట్టు తెలిసింది. గవర్నర్ నిర్ణయంతో కర్నాటకలో నెలకొన్న రాజకీయ గందరగోళం, బీజేపీ చేపడుతున్న నిరసనలపైనా నేతలు సమాలోచనలు సాగించినట్టు సమాచారం. మరోవైపు ముడా స్కామ్‌లో సీఎం సిద్ధరామయ్యపై కాషాయ నేతలు పసలేని ఆరోపణలు చేస్తున్నారని కర్నాటక మంత్రి దినేష్ గుండూరావు అన్నారు. సీఎంను టార్గెట్ చేసి తమ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని బీజేపీ నేతలు కుట్రపన్నారని ఆరోపించారు. మంత్రి హుబ్బలిలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ముడా స్కామ్‌లో సీఎం ఎలాంటి తప్పూ చేయలేదని అన్నారు. అధికార దుర్వినియోగం జరగలేదని చివరికి విపక్షానికీ తెలుసని చెప్పారు. పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నేతలంతా సిద్ధరామయ్య వెన్నంటి ఉన్నారని చెప్పారు. ఈ ఘటన అనంతరం పార్టీలో మునుపెన్నడూ లేని ఐక్యత నెలకొందని చెప్పారు. అవినీతి మన వ్యవస్థలో వేళ్లూనుకుందని, ఎక్కడైనా అవినీతి జరిగితే దానిపై చర్యలు చేపట్టాలని, చట్ట ప్రకారం ముందుకెళ్లాల్సి ఉంటుందని దినేష్ గుండూరావు పేర్కొన్నారు. ఇదిలావుంటే గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ భాజపాకు అనుకూలంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భాజపా ఒత్తిళ్లకు తలొగ్గి ప్రభుత్వం పంపిన 15 బిల్లులను గవర్నర్ వెనక్కి పంపారు. 'భాజపాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటే.. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఎందుకు?' అని ప్రశ్నించారు. బిల్లుకు సంబంధించి ఏవైనా ప్రశ్నలు ఉంటే ప్రభుత్వం సమాధానమిస్తుందని పేర్కొన్నారు. గవర్నర్‌కు మంచి ఉద్దేశాన్ని ఇవ్వాలని ఆ దేవుడుని కోరుకుంటున్నానన్నారు. మూడా స్కామ్‌లో సీఎం సిద్ధరామయ్యను విచారించేం దుకు అనుమతి మంజూరు చేయడాన్ని శివకుమార్ ఖండించారు. సీఎంకు పార్టీ సభ్యులంతా అండగా నిలుస్తారన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చేందుకు భాజపా, జేడీ (ఎస్)లు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వారి ప్రయత్నాలు ఫలించవని అన్నారు.

## పుతిన్‌తో మోడీ ఆలింగనంపై విమర్శలు

### ఘాటుగా సమాధానం ఇచ్చిన జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ప్రధాని మోదీ ఆలింగనం చేసుకోవడంపై పలు పాశ్చాత్య దేశాల నుంచి గతంలో విమర్శలు వచ్చాయి. తాజాగా మోదీ ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ముందు ఇదే విషయం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై ఘాటుగా స్పందించిన జైశంకర్.. మోదీ-పుతిన్ మధ్య స్నేహాన్ని పాశ్చాత్య దేశాలు సరిగా అర్థం చేసుకోలేవని.. సంస్కృతి అంతరమే అందుకు కారణమని పేర్కొంటూ చురకలంటించారు. మా ప్రాంతంలో ఒకరినొకరు భేటీ అయినప్పుడు ఆలింగనం చేసుకోవడం సహజం. ప్రజా సంబంధాల్లో భాగం. భారతీయ సంస్కృతిని మరింత ఇనుమడింపజేస్తుంది. ఇప్పుడు జెలెన్‌స్కీ కూడా మోదీని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇది మీ సంస్కృతిలో భాగం కాకపోవచ్చు. ఈ విషయంలో మన మధ్య సాంస్కృతిక అంతరముందని భావిస్తున్నా అని పుతిన్-మోదీ హగ్‌పై ప్రశ్నించిన ఓ పాశ్చాత్య మీడియా ప్రతినిధికి జైశంకర్ ఘాటు సమాధానం ఇచ్చారు. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. మాస్కో-కీవ్ మధ్య కొనసాగుతున్న ఘర్షణపైనే ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించుకున్నారని చెప్పారు. ఉక్రెయిన్‌లో భారత ప్రధాని పర్యటన చారిత్రాత్మకమన్న ఆయన.. నాలుగు ప్రధాన ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేశాయన్నారు. పర్యటన నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని భారత్ పర్యటనకు రావాలని ప్రధాని మోదీ ఆహ్వానించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం
24 ఆగస్టు
2024





# మెట్రో స్టేషన్లలో ఫ్రీ పార్కింగ్ ఎత్తివేత

## 25న నాగోల్ వద్ద మహాధర్నాకు పిలుపు

హైదరాబాద్,ఆగస్ట్ 23 : నగర మెట్రోస్టేషన్ల వద్ద ఫ్రీ పార్కింగ్ సదుపాయం పునరుద్ధరించాలంటూ ఈనెల 25న నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద ప్రయాణికులు మహాధర్నాకు దిగనున్నారు. ఇటీవల నాగోల్, మియాపూర్ మెట్రోస్టేషన్ల వద్ద ఉచిత పార్కింగ్ సదుపాయం ఎత్తివేస్తూ ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో నిర్ణయం తీసుకుంది. దీనిపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల నుంచి అడ్డగోలుగా దోపిడి చేస్తున్నారంటూ ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు యాజమాన్యం ఎల్ అండ్ టీ భారీ షాక్ ఇచ్చింది. ఆగస్టు 14న ఉదయం నాగోల్ స్టేషన్ వద్దకు వెళ్లిన ప్రయాణికులు అవాక్కయ్యారు. అప్పటివరకూ ఉన్న ఉచిత పార్కింగ్ సదుపాయాన్ని తొలగిస్తూ.. ప్రీపెయిడ్ పార్కింగ్ బోర్డు దర్శనమిచ్చింది. దీన్ని చూసిన వారంతా నోరెళ్లబెట్టారు. ద్విచక్రవాహనాన్ని 2గంటలు పార్కింగ్ చేస్తే రూ.10, అలాగే 8గంటలపాటు చేస్తే రూ.25, అదే 12గంటలపాటు పార్క్ చేయాల్సి వస్తే రూ.40కట్టాలంటూ యాజమాన్యం పేర్కొంది. కారును రెండు గంటలపాటు పార్క్ చేస్తే రూ.30, 8గంటలకు అయితే రూ.75, అదే 12గంటలపాటు పార్క్ చేస్తే రూ.120 చెల్లించాలంటూ ప్రీపెయిడ్ పార్కింగ్ బోర్డు కనిపించింది. అదనంగా ఒక్కో గంటకు మరో రూ.5చొప్పున చెల్లించాలంటూ తెలిపింది. పార్కింగ్ కోసం 40శాతం డిస్కౌంట్‌తో నెలవారీ పాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనిపై ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఎప్పుడూ లేనిది పార్కింగ్ కోసం నగదు వసూలు చేయడం ఏంటని మండిపడ్డారు. నాగోల్ మెట్రో స్టేషన్ లోపలికి వెళ్లి అధికారులను నిలదీశారు. ఎప్పటిలాగే ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లో పని చేసే తాము అక్కడ అ÷–దదెలు కట్టలేక నాగోల్, ఎల్బీ నగర్ ప్రాంతాల్లో ఉంటున్నామని, ఛార్జీలు కాకుండా పార్కింగ్ ఫీజు చెల్లించాలంటూ మెట్రో కొత్త రూల్స్ తీసుకురావడం దారుణమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఛార్జీలు, పార్కింగ్ ఫీజుల కోసం నెలకు వేల రూపాయలు సర్పించుకోవాల్సి వస్తుందంటూ మె?రపెట్టుకున్నారు. మేరకు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గత శనివారం రోజునా సీపీఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బేగంపేటలోని మెట్రో రైలు భవన్ ఎదుట ధర్నాకు దిగారు. అయినా యాజమాన్యం వెనక్కి తగ్గలేదు. దీంతో తాజాగా మెట్రో ప్రయాణికులు ఈనెల 25న మహాధర్నాకు పిలుపునిచ్చారు. దీనిపై ఎల్ అండ్ టీ మెట్రో ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

# బెయిల్ కోసం కేజ్రీకి తప్పని ఎదురుచూపులు

## 5వతేదీకి విచారణ వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : సీబీఐ నమోదు చేసిన ఎక్సైజ్ పాలసీ కేసులో బెయిలు కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబర్ 5వ తేదీకి సుప్రీంకోర్టు శుక్రవారం వాయిదా వేసింది. దీంతో బెయిల్ కోసం కేజ్రీవాల్ మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. సీబీఐ అరెస్టును సవాలు చేస్తూ ఒక పిటిషన్, బెయిలు కోరుతూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ పిటిషన్లలో ఒక దానికి సీబీఐ తన స్పందన తెలియజేయగా, రెండో పిటిషన్‌కు స్పందన తెలియజేసేందుకు మరింత వ్యవధి కావాలని కోర్టును కోరింది. దీంతో రెండో పిటిషన్‌పై సీబీఐ సమాధానం సమర్పించేందుకు కోర్టు వారం రోజులు గడువు ఇచ్చింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021–22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో గత మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. దీనికి ముందు 2023 ఫిబ్రవరిలో ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అవకతవకల ఆరోపణలపై సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది.కాగా, కీలకమైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 2025 ప్రథమార్థంలో జరగాల్సి ఉన్నాయి. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో 62 అసెంబ్లీ స్థానాల్లో 'ఆప్' విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ కేవలం 8 సీట్లకే పరిమితం కాగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవకుండానే చతికిలపడింది.

# సినీనటి హేమకు ఊరట

## మా సస్పెన్షన్ ఎత్తివేత

హైదరాబాద్,ఆగస్ట్23 : సినీనటి హేమపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) నిర్ణయం తీసుకుంది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆదేశాలతో హేమపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం తెలిపింది. గత కొన్ని రోజుల కిందట బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో సినీ నటి హేమను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని హేమ స్పష్టం చేశారు. హేమను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆమెను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో మరోసారి మీడియాకు ముందుకు వచ్చిన హేమ.. మీడియాలో వస్తున్న నిరాధారమైన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని, తనని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని, దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకున్నట్లు నివేదికలు సమర్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో 'మా' అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు లేఖతో పాటు, మెడికల్ సర్టిఫికెట్‌లను పంపారు. హేమ పంపిన ఆధారాలను పరిశీలించిన 'మా' ఎగ్జిక్యూటివ్ కమిటీ అన్ని అంశాలను పరిశీలించి, ఆమెపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.

# ముందు కాంగ్రెస్ పెద్దల ఇళ్లు కూల్చండి

## తరవాతే సామాన్యుల జోలికి వెళ్లండి: కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్ 23 : ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల పరిధిలో అక్రమంగా ఉన్న భవనాలన్నీ కూల్చాల్సిందే.. నేతల భవనాలను కూల్చిన తర్వాత సామాన్యులవి కూల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దాడులు, పోలీసు నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర డీజీపీని కేటీఆర్, సీనియర్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తన ఇల్లు బఫర్ జోన్ పరిధిలోని లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబుతున్నారని ఓ మీడియా ప్రతినిధి కేటీఆర్‌ను ప్రశ్నించగా.. ఆయన ఈ విధంగా బదులిచ్చారు. పొంగులేటికి అంత శ్రమ అవసరం లేదు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి శాటిలైట్ మ్యాప్స్ ఉన్నాయి. ఆయన అంత బాధపడాల్సిన అవసరం కూడా లేదు. ఎలా చెరువులు పూడ్చి కట్టారో అవన్నీ కూడా శాటిలైట్ ఇమేజెస్ ఉన్నాయి. చూసుకోండి.. రంగనాథ్ గారితో మాట్లాడుకోమనండి. ఎఫ్‌టీఎల్, బఫర్‌లో ఉన్న నిర్మాణాలను మొదట కూల్చడం ప్రారంభించండి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, కేవీపీ రామచంద్రరావు, మధుయాష్కీ, గుత్తా సుఖేందర్ రెడ్డి లాంటి నేతల భవనాలను కూల్చేసి ఆ తర్వాత సామాన్యుల భవనాలను కూల్చేయండి అని కేటీఆర్ సూచించారు.

# అప్పుల్లోకి నెడుతున్న ఉచిత పథకాలు!

రుణమాఫీపై రచ్చ నడుస్తోంది. ఉచిత బస్సు పథకంపైనా విమర్శలు వస్తున్నాయి. ఆధునికంగాఅభివృద్ది చెందుతున్న ఈ కాలంలోనూ ఇంకా ఉచిత పథకాలతో ఓటు బ్యాంక్‌ను రూపొందించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చేసినప్పటికీ తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ మట్టి కరిచారు. ప్రజలు తాత్కాలిక తాయిలాలకు ఓటేయరని ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు నిరూపించాయి. అయినా ఇంకా వీటిచుట్టే పాలకులు తిరుగుతున్నారు. తాజాగా దళితబధు అమలు చేయాలంటూ కొందరు ప్రజాభవన్ ముట్టడికి యత్నించారు. రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ గురువారం ఆందోళనలకు దిగింది. ఇలా తమ థకాలను అమలు చేయాలని రెచ్చగొట్టేలా చేస్తున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాంటి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైకాపా ఒకే రకమైన రాజకీయంతో సాగుతున్నారు. నిజానికి ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. కోలుకోలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబంధు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుని రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా అప్పుల్లో కూరుకునేలా చేశారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ది పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ది కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ది అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయ పడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పించి అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ది పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇలాంటి

విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదని గతేడాదిగా చూస్తున్నాం. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు గుర్తించి వారిని పైకి తీసుకుని రావడంలో తప్పు లేదు. చిన్నచిన్న పరికరాల లాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించ కూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అందుకే ఉచితాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.

# బిజెపిలో ఎదగలేకపోతున్న కొత్త తరం

## మోడీ ద్వయం గుప్పిట్లో పార్టీ యత్రాంగం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్ధతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. దీనికితోడు గత దశాబ్దకాలంగా మోడీకి తిరుగులేదన్నట్లుగా పార్టీని గుప్పిట పెట్టుకున్నారు. దీంతో ఇప్పుడు మోడీ తరవాత ఎవరంటే... సమాధానం లేదు. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాట పడుతున్నారు. గత పదేదేళ్లుగా పాదం మోపిన మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వంయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. వారిని కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. గడ్కరీ లాంటి సీనియర్ నేతల మాటలకు కూడా విలువ లేదని మొన్న పార్లమెంట్ సమావేశాల చర్చ సందర్భంగా తేలిపోయింది. ఆయన సూచించిన బీమా

పథకాల జిఎస్టీని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిర్ద్వందగా తోసిపుచ్చారు. ఇకపోతే అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఇందులో భాగంగా వాజ్‌పేయ్, అద్వానీ నాటి నేతలను గౌరవంగా పక్కకు తప్పించారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ వృధ్దాప్యం కారణంగా ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనలేకుండా చేశారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కూడా మధ్యప్రదేశ్నుంచి కేంద్రంలోకి రప్పించారు. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. అనేక సంవత్సరాల ఎ ాటు ఏర్పడిన వరుస ఖాళీలను భర్తీ చేయకుండా, అత్యున్నత స్థాయి పార్టీ వేదికలను పునర్వ్యవస్థీ కరించింది. పార్లమెంటరీ బోర్డులోనూ, కేంద్ర ఎన్నికల కమిటీలోనూ కొన్ని కొత్త మొఖాలు చేరాయి. అతిరథమహారథులు అనుకున్నవారంతా పక్కకుపోయారు. ఆరెస్సెస్‌కు వీరవిధేయుడైన నితిన్ గడ్కరీని తొలగించడం ఇప్పటికైతే జరక్కపోవచ్చు. ఆయనకు స్వతంత్రంగా పనిచేసుకొనే మంత్రి అనీ, సమర్థుడనీ విపక్షాల్లో సైతం మంచిపేరున్నది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయస్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడి, అమిత్ షాలు నిలుపుకున్నారు. మధ్యప్రదేశ్ చౌహాన్‌ను వదిలేయడం వెనుక పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపీ యోగిని ప్రమోట్ చేయకుండా పార్టీ పెద్దలిద్దరూ వదిలేస్తారని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడు యోగి విజయంతోనే, రేపు మోదీ అంటూ మొన్నటి యూపీ ఎన్నికల్లో అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మోదీ తరువాత ఆయనే అని అంతా అనుకుంటున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ చర్యద్వారా ఆయనకూ, ప్రజలకూ స్పష్టమైన సందేశం ఇవ్వదల్చుకున్నట్టుంది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. పార్టీలో తమ ఆధిపత్యంతో సాగేలా చర్యలు తీసుకున్నారు. కొందరు కొత్తతరం నేతలకు అవకాశాలు ఇచ్చారు. తెలంగాణ నుంచి లక్ష్మణ్‌కు అవకాశం ఇవ్వడం ఇందులో భాగమే.

ఇకముందు అనేక రకాల మార్పులు చోటుచేసుకోగలవు.

# ఎన్‌సీసీ శిబిరం పేరుతో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం

## అరెస్టుకు ముందే నిందితుడు ఆత్మహత్య

చెన్నై,ఆగస్ట్ 23 : నకిలీ ఎన్‌సీసీ శిబిరం పేరుతో 13 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడడంతో పాటు పలు లైంగిక వేధింపుల కేసుల్లో నిందితుడిగా ఉన్న శివరామన్ (30) మృతి చెందాడు. అరెస్టుకు ముందే పురుగుల మందు తాగిన నిందితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. ఎన్‌సీసీ శిబిరం పేరుతో 13 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన శివరామన్ అరెస్టుకు ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. వెంటనే అతడిని కృష్ణగిరిలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడంతో పాటు మెరుగైన చికిత్స కోసం సేలం ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే 11 మందిని అరెస్టు చేశామని, అరెస్టయిన వారిలో ఇద్దరు ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్, పాఠశాల కరస్పాండెంట్ కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఇదిలాఉండగా.. కేసు దర్యాప్తును వేగవంతం చేసి 60 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా ఇతర పాఠశాలల్లోనూ నకిలీ ఎన్‌సీసీ శిబిరాలు నిర్వహించి లైంగిక వేధింపులకు పాల్పడ్డారా అనే కోణంలో సిట్ బృందం దర్యాప్తు చేస్తుంది. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా బర్గూర్ సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఎన్‌సీసీ క్యాంపు పేరుతో ఓ శిబిరం నిర్వహించారు. ఇందులో 17 మంది విద్యార్థినులు పాల్గొనగా వారికి అక్కడే బస ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో నిందితుడు శివరామన్ 13 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం బాలిక ప్రిన్సిపల్‌కు చెప్పినా నిందితుడిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలో బాలిక అనారోగ్యానికి గురవడంతో తల్లిదండ్రులకు విషయం తెలిసింది. వెంటనే పోలీసులను ఆశ్రయించగా.. పోక్సో చట్టం కింద 11 మందిని అరెస్టు చేశారు. అయితే నిందితుడు గతంలోనూ ఇలాంటి శిబిరాలు నిర్వహించి బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడేవాడనే ఆరోపణలు ఉన్నాయి.

# డెమక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలాహ్యారిస్

## నామినేషన్ స్వీకరించిన ఉపాధ్యక్షురాలు

## తనతల్లి దీవనలు పైనుంచి ఉన్నాయని వ్యాఖ్య

చికాగో,ఆగస్ట్ 23 : డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ నామినేషన్ స్వీకరించారు. చికాగోలో జరిగిన డీఎన్సీ మీటింగ్‌లో ఆమె నామినేషన్ ఆమోదించారు. డెమోక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా నామినేషన్ స్వీకరించిన రెండో మహిళగా కమలా హ్యారిస్ నిలిచారు. కన్వెన్షన్‌లో హ్యారిస్ మాట్లాడుతూ తన తల్లి శ్యామలా గోపాలన్‌ను గుర్తు చేసుకున్నారు. ప్రతి రోజూ తన తల్లిని మిస్ అవుతున్నట్లు ఆమె చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను వెళ్తున్న దారి అసాధారణ మైందన్నారు. కానీ ఇలాంటి జర్నీలు కొత్తేమీ కాదన్నారు. తన తల్లి పైనుంచి చూస్తుంటుందని, ఆమె సంతోషంతో దీవిస్తుందని ఆశిస్తున్నట్లు హ్యారిస్ తెలిపారు. 19 ఏళ్ల వయసులో తన తల్లి దేశం దాటి వచ్చినట్లు గుర్తు చేశారు. బ్రెస్ట్ క్యాన్సర్ సైంటిస్టుగా కెరీర్ కోసం తన తల్లి ఇండియా నుంచి కాలిఫోర్నియా వచ్చినట్లు కమలా హ్యారిస్ వెల్లడించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 24 ఆగస్టు 2024




# వైకాపా పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

**గ్రామసభల ద్వారానే అభివృద్ధికి ప్రణాళికలు**

**బాధ్యతగా పనిచేయాలన్నదే కూటమి లక్ష్యం**

**చంద్రబాబు సమర్థతోనే అప్పల నుంచి బయటపడగలం**

**'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన సభలో పవన్**



అన్నమయ్య,ఆగస్ట్ 23 : రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. గ్రామాలకు ఏం కావాలనేదానిపై చిత్తశుద్ధితో ఆలోచిస్తేనే మంచి జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, స్వర్ణ గ్రామాలు చేసుకోవాలనేదే లక్ష్యమన్నారు. గ్రామాలు పచ్చగా ఉంటే మనమంతా హాయిగా ఉంటామన్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లెలో 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన గ్రామ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ఏం చేయాలన్న అంశంలో గ్రామసభ చాలా ముఖ్యం. ఉన్న నిధులను కూడా దారి మళ్లించిన పరిస్థితి గతంలో చూశాం. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీని బలోపేతానికి అన్ని చర్యలు చేపడుతున్నాం అన్నారు. వైసీపీ హయాంలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 75 శాతం గ్రామాల్లో వైసీపీకి చెందిన సర్పంచ్‌లే ఉన్నారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు.. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేయాలని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగానే అభివృద్ధే కూటమి లక్ష్యమని అన్నారు. దేశభక్తి పంచాయతీల నుంచే రావాలన్నారు. గ్రామస్థాయి నుంచి వచ్చిన నాయకులే జాతీయ స్థాయికి వెళ్లారన్నారు. పంచాయతీ వ్యవస్థ దేశానికి వెన్నెముక అని పవన్ పేర్కొన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. పదవులు తనకు అలంకరణ కాదని.. బాధ్యత అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు అపార అనుభవం ఏపీకి అవసరమని పేర్కొన్నారు.ఏపీని అప్పుల బారి నుంచి తప్పించి.. సంపద సృష్టించేందుకు చంద్రబాబు అనుభవం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చంద్రబాబు నుంచి నేర్చుకోవడానికి తాను ఎప్పుడూ సిద్ధమన్నారు. ప్రభుత్వ భూముల రక్షణకు సరికొత్త చట్టం తెస్తామన్నారు. ఐదేళ్లలో 20 గ్రామసభలు జరిగేలా చూస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అవసరమైతే గూండా యాక్టు కూడా తెస్తామన్నారు. గ్రామాల్లో కళాశాలలు, క్రీడా మైదానాలు లేని దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వ భూములు ఉంటే నిర్మాణాలు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమేనన్నారు. దాతలు ముందుకొస్తే తాను కూడా నిధులు తీసుకొచ్చి.. క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. బాధ్యతల నుంచి తాము పారిపోబోమని.. నిరంతరం పని చేస్తామని పవన్ తెలిపారు. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్రదండం లేదని.. గుండెల నిండా నిబద్ధత ఉందన్నారు. చంద్రబాబు అనుభవం ఏపీకి అవసరమని తాను చాలా సభల్లో చెప్పానన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గ్టటెక్కించగలిగేది ఒక్క చంద్రబాబేనన్నారు. లక్షల మందికి ఒకటో తేదీనే పెన్షన్లు ఇవ్వగలిగారని చంద్రబాబును పవన్ ప్రశంసించారు. తన కంటే బాగా ఆలోచించగలిగేవాళ్ల వెంట నడిచేందుకు తానెప్పుడూ సంకోచించబోనన్నారు. పరిపాలన అనుభవం ఉన్న చంద్రబాబు నుంచి ఎంతో నేర్చుకోవాలనే తపను తనకు ఉందన్నారు. ప్రజల కోసం కూలీ మాదిరిగా పనిచేసేందుకు తాను సిద్ధమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 13,326 పంచాయతీలు బలపడితే రాష్ట్ర అప్పులన్నీ తీర్చగలం. బాధ్యతల నుంచి మేం పారిపోం.. నిరంతరం పనిచేస్తాం. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్రదండం లేదు.. గుండెల నిండా నిబద్ధత ఉంది. సీఎం చంద్రబాబు అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు అవసరమని చాలా సభల్లో చెప్పా. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించగలిగేది ఒక్క చంద్రబాబే. లక్షలమందికి ఒకటో తేదీనే పింఛన్లు ఇవ్వగలిగారు. నాకంటే బాగా ఆలోచించ గలిగేవాళ్ల వెంట నడిచేందుకు నేనేమీ సంకోచించను. పాలనానుభవం ఉన్న చంద్రబాబు వద్ద నేర్చుకోవాలనే తపన నాకుంది. ప్రజల కోసం కూలీ మాదిరిగా పనిచేసేందుకు నేను సిద్ధం. వారికి కష్టమొస్తే అండగా ఉంటా. పదవి నాకు అలంకారం కాదు.. బాధ్యతగా ఉంటా. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలి. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదు. అవసరమైతే గూండా యాక్ట్ తెస్తాం. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమే. గ్రామాల్లో క్రీడా మైదానాలు కూడా లేని పరిస్థితి ఉంది. దాతలు ముందుకొస్తే నేను కూడా నిధులు తీసుకొచ్చి క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తా. రాయలసీమ నుంచి వలసలు నివారిస్తాం. ఉపాధి అవకాశాలు పెంచుతాం. వలసలను అరికట్టేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ తీసుకొస్తాం' అని పవన్‌కల్యాణ్ అన్నారు. ఇకపోతే మైసూరువారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్తపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలంటేనే భయపడే సమయంలో ఆమె బరిలో నిలిచి విజయం సాధించారన్నారు. 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరుతో రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లెలో నిర్వహించిన గ్రామసభలో పవన్ మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఎన్నికల సమయంలో రోడ్లపైకి రావాలంటేనే అందరూ భయపడే పరిస్థితి. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో నిలబడి సంయుక్త విజయం సాధించారు. మిలిటరీలో పనిచేసిన భర్తను కోల్పోయి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె భావించారు. నిజంగా అది నా గుండెను కదిలించింది. సంయుక్త పట్టుదల చేసి ఇలాంటి ఆడబిడ్డలు రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నా. ఆమె గెలిచాక చాలా ఆనందంగా అనిపించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

# టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

**రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని రుణం**

**కేంద్రమంత్రి సింధియాను కోరిన సిఎం రేవంత్**

న్యూఢిల్లీ,ఆగస్ట్23 : టీ ఫైబబైర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ -ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ ÷బైర్ నెట్ వర్క్ (ఎన్‌ఎఫ్‌ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్‌ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతిరాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# పంచాయితీ వ్యవస్థని బలోపేతం చేసేలా సభలు

**వల్లభాపురం గ్రామసభలో మంత్రి నాదెండ్ల మనోహర్**

గుంటూరు,ఆగస్ట్ 23 :అవినీతి లేకుండా పంచాయితీ వ్యవస్థని బలోపేతం చేసుకునే విధంగా గ్రామ సభలు జరగాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం వల్లభాపురంలో గ్రామ సభలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి , వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోషల్ ఆడిట్ సక్రమంగా నిర్వహించలేదంటూ అధికారులపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగు పరుచుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూతూ మంత్రంగా కార్యక్రమాలు చేయవద్దంటూ అధికారులపై మండిపడ్డారు. తాగునీరు, పెన్షన్, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం,మందుల సమస్యలు,మురుగు నీటి సమస్యలను మంత్రి మనోహర్ దృష్టికి గ్రామస్థులు తీసుకువచ్చారు. గతంలో స్పీకర్‌గా ఉన్న తాను కోట్లాది రూపాయలతో తెనాలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టానని మంత్రి వెల్లడించారు. గ్రామాల అభివృద్దే గ్రామ సభల ముఖ్య ఉద్దేశమన్నారు. మూడు నెలల్లోనే నిధులు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి పనులు చేపడతామన్నారు. గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కూడా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. నిజాయితీగా పని చెయ్యని అధికారులపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు. రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దని.. యూరియా కంపెనీలలో తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచుతామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా మామిళ్ల పల్లి ఎన్నిక

మహబూబ్ నగర్,ఆగస్ట్ 23 : మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన ఛైర్మన్ గా వనపర్తి జిల్లాకు చెందిన మామిళ్ల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఛైర్మన్ పదవి కోసం డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఒకే ఒక నామినేషన్ రావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఏకగ్రీవంగా ఎన్నికైన ఛైర్మన్ కు ఎన్నికల నిర్వహణ అధికారి టైటస్ పాల్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, జి.మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి నూతనంగా ఎన్నికైన ఛైర్మన్?కు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలను అందించాలని కోరారు.

# షూటింగ్‌లో హీరో రవితేజకు గాయం

**స్వల్ప సర్జరీతో ఇంట్లోనే రెస్ట్**

హైదరాబాద్,ఆగస్ట్ 23 : మాస్ మహారాజా రవితేజకు షూటింగ్ లో గాయాలు అయినట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం భాను దర్శకత్వంలో తన 75వ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్లో రవితేజ కుడి చేతికి గాయమైనట్లుగా తెలుస్తోంది. గాయంతోనే రవితేజ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. అయితే కుడి చేతికి అయిన గాయం ఎక్కువ కావడంతో యశోద ఆసుపత్రిలో రవితేజకు శస్త్ర చికిత్స చేయించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని రవితేజకు వైద్యులు సూచించారు. ఇక రవితేజకు శస్త్ర చికిత్స జరిగిందని ఆయనకు ఆపరేషన్ జరిగిందంటూ రవితేజ పిఆర్ టీం వెల్లడించింది. రవితేజ ఇటీవల 75వ సినిమా షూటింగ్లో పాల్గొంటున్న సమయంలో ఆయన కుడి చేతి కండరాలకు ప్రమాదం జరిగిందని వెల్లడించారు. అయితే గాయం ఉన్నప్పటికీ నిర్మాతల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని షూట్ కొనసాగించాడని, అయితే దురదృష్టవశాత్తు ఆ గాయం మరింత ముదిరిందని చెప్పుకొచ్చారు. డాక్టర్లను సంప్రదిస్తే శాస్త్ర చికిత్స చేయాల్సిందేనని చెప్పడంతో చివరికి శాస్త్రవేత్త చేయించుకున్నారని పూర్తిగా కోల్పోవడానికి ఆరు వారాల బెడ్ రెస్ట్ అవసరమవుతుందని వైద్యులు సూచించినట్లు పిఆర్ టీం వెల్లడించింది. ఇక రవితేజ ఇటీవల మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. హరీష్ శంకర్ డైరెక్షన్లో తెరకెక్కిన ఈ సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్గా నటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చింది.

## అచ్యుతాపురం ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సి సుమోటో కేసు

**రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. దీనిపై సుమోటోగా కేసు నమోదు చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ.. డీజీపీ, సీఎస్‌లకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. యాజమాన్యం నిర్లక్ష్యం, ఇతర అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని విచారణ చేయాలని సూచించింది. కాగా, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలోని ఫార్మా కంపెనీలో ఈ నెల 21న బుధవారం జరిగిన ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. 36 మంది గాయపడ్డారు. ఉదయం షిఫ్టు వారు పనులు ముగించుకొని సాయంత్రం షిఫ్టు వారు విధుల్లోకి వస్తోన్న క్రమంలో రియాక్టర్ పేలడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాద ధాటికి కంపెనీ పై కప్పు కూడా ఒక్కసారిగా కుప్పకూలి గందరగోళం నెలకొంది. కొన్ని మృతదేహాలు గుర్తు పట్టలేనంతంగా ఛిద్రమైపోయాయి. అటు, ఈ ఘటనపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేసింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.25 లక్షల పరిహారం అందించింది.

# సెజ్ బాధితులకు జగన్ పరామర్శ

**ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది**

**అచ్యుతాపురం ఘటన బాధాకరమని వ్యాఖ్య**

అనకాపల్లి,ఆగస్ట్ 23 : అచ్యుతాపురం ఘటన బాధాకరమని.. ప్రమాదం జరిగింది పట్టపగలైనా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ శుక్రవారం అనకాపల్లిలో పర్యటించారు. అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి.. అనకాపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న బాధితులను ఆయన పరామర్శించారు. ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్య సేవలపై జగన్ ఆరా తీశారు. ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరఫున అండగా ఉంటామని.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మరోవైపు, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం అందించింది. తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.25 లక్షల చొప్పున అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్మిక శాఖ మంత్రి కూడా తన దగ్గర వివరాలు లేవన్నారని.. ఎంతమంది చనిపోయారో తెలియదని చెప్పారని పేర్కొన్నారు. ఘటనా స్థలానికి అంబులెన్సులు కూడా రాని పరిస్థితి నెలకొందని.. బాధితుల్ని కంపెనీ బస్సుల్లో తీసుకొచ్చారని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎల్జీ పాలిమర్స్ ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించామని 24 గంటల్లోపే పరిహారం అందించామని గుర్తు చేశారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరగాలని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు సకాలంలో పరిహారం ఇవ్వకుంటే తానే వచ్చి స్వయంగా ధర్నా చేస్తానని.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. పరిశ్రమలపై పర్యవేక్షణ ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని అన్నారు.

# జగన్ అనే భూతాన్ని భూస్థాపితం చేయాలి

**పేద ప్రజలకు న్యాయం జరిగేలా పాలన**

**గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసేలా కార్యక్రమాలు**

**ఉపాధి కింద వందరోజుల పని ద్వారా అభివృద్ధి**

**నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి**

**స్వర్ణ వానపల్లి గ్రామసభలో సిఎం చంద్రబాబు**

అంబేద్కర్ కోనసీమ, ఆగస్ట్23 : జగన్ లాంటి వ్యక్తులు ఈ సమాజానికి చేటు అని.. కానీ జగన్ అనే భూతం ఇంకా ఈ రాష్ట్రాన్ని పట్టుకుని వేలాడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ భూతాన్ని ప్రజలు శాశ్వతంగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని చంద్రబాబు అన్నారు. గత 5 ఏళ్లలో గ్రామాలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదని.. సర్పంచులని వేధించారని అన్నారు. నియోజక వర్గానికి ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే ముఖ్యం అని అన్నారు. చివరకు గత 5 ఏళ్లలో, స్థానిక సంస్థల ఎన్నికలని అపహాస్యం చేశారని అన్నారు. ఐదేళ్లపాటు జగన్ పరదాల పాలన చేశారంటూ విమర్శించారు. జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే స్కూళ్లు మూసేసేవారని, చెట్లు నరికి వేసేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే తాము పేద ప్రజలకు న్యాయం జరిగే పాలనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం అన్నారు. 2014-19 మధ్య గ్రామాభివృద్ధికి స్వర్ణయుగం అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం వానపల్లిలో శుక్రవారం సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా స్వర్ణ వానపల్లి గ్రామ-సభకు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ-సభలు పెట్టి.. ఈ ఏడాది నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి తీసుకున్నాం. నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ పథకం కింద ఈ ఏడాది 84లక్షల కుటుంబాలకు పని దొరుకుతుంది.

గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బంది పడ్డారు. వైకాపా సభలకు వెళ్లినవారు బయటకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం. గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని అనినారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నరేగా నిధులు నేతల జేబుల్లోకి వెళ్లాయి. 2014-19 మధ్య 27,444 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశాం. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేస్తాం. పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం చేస్తాం. గ్రామాల్లోని పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఇళ్లకు విద్యుత్, సురక్షిత తాగునీరు ఇచ్చే బాధ్యత మాది. వైకాపా పాలనకు, మా పాలనకు బేరీజు వేయండి. మా హయాంలో వేసిన వీధిదీపాలను కూడా వైకాపా నేతలు దొంగిలించుకు పోయారు. వైకాపా భూతాన్ని పూర్తిగా భూ స్థాపితం చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. కేంద్రం సాయంతో గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పించాలనే ఎప్పుడూ ఆలోచిస్తుంటా. 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని సీఎం వివరించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరదాల పాలన చేశారంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే పాఠశాలలు మూసివేశారని, చెట్లు నరికి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రావాలంటే పరదాలు కట్టాలని, ప్రతిపక్షాలను హౌస్ అరెస్టులు చేయాల్సిందే అంటూ ధ్వజమెత్తారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీయే. సింపుల్ గవర్నెన్స్ సింపుల్ గవర్నమెంట్ మాది. గ్రామ అవసరాల కోసమే పనులు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల అవసరాలు కోసం కాదు. ఉపాధి హామీ పథకం ద్వారా 100 పని దినాలు కల్పించేందుకు రూ.4,500 కోట్లు మంజూరు చేశాం. 87 పనులు ద్వారా రూ.54లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రౌడీయిజం చేశారు. 57శాతం ఓట్లు వేసి 93శాతం గెలిపించారు. జగన్ లాంటి భూతాన్ని భూస్థాపితం చేయాలి. జగన్‌కు రంగుల పిచ్చి ఉంది. గత టీడీపీ ప్రభుత్వం వేసిన దీపాల్లో 43శాతం వెలగకుండా చేశారని' మండిపడ్డారు.



# సారథిగా జస్‌ప్రీత్ బుమ్రా పనికిరాడు: దినేశ్ కార్తీక్

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సారథిగా పనికిరాడని మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ అన్నాడు. బుమ్రాను కెప్టెన్ చేయాలనే ఆలోచనే సరికాదని అభిప్రాయపడ్డాడు. బుమ్రా నాయకత్వ బాధ్యతలు చేపడితే అతని బౌలింగ్‌పై ప్రభావం చూపుతుందన్నాడు. టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024 గెలవడంలో జస్‌ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం వరల్డ్ బెస్ట్ పేసర్‌గా బుమ్రా విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నాడు. వైవిధ్యమైన బౌలింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతూ.. భారత విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుమ్రా.. సారథ్య బాధ్యతలు చేపట్టడంపై ఆసక్తికనబర్చాడు. పేస్ బౌలర్లకు కెప్టెన్‌గా అవకాశాలు రావడం లేదని కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. కపిల్ దేవ్, ఇమ్రాన్ ఖాన్‌లతో పాటు ప్యాట్ కమిన్స్ కెప్టెన్లుగా సక్సెస్ అయ్యారని, ప్రపంచకప్ టైటిళ్లను కూడా గెలిచారని బుమ్రా ఉదాహరణగా చెప్పుకొచ్చాడు. భవిష్యత్తులో టీమిండియా సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు సుముఖంగా ఉన్నట్లు పరోక్షంగా వెల్లడించాడు. అయితే బుమ్రా వ్యాఖ్యలతో సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చకు తెరలేసింది. కొందరు కెప్టెన్సీకి బుమ్రా సరైనోడే అంటే.. మరికొందరు మాత్రం అతను పనికిరాడని కామెంట్ చేస్తున్నారు. కెప్టెన్సీ అతని బౌలింగ్‌పై ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. తాజాగా దినేశ్ కార్తీక్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. బుమ్రాను కోహినూర్ వజ్రంతో పోల్చిన దినేశ్ కార్తీక్.. కెప్టెన్సీకి మాత్రం అతను పనికిరాడని స్పష్టం చేశాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలర్. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్ ప్రకారం అన్ని ఫార్మాట్లలో ఆడటం చాలా కష్టం. ముఖ్యంగా పేసర్లకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ అత్యంత కీలకం. ఎప్పటికప్పుడు అతని పరిస్థితిపై సమీక్షిస్తూ ఉండాలి. ఇలాంటి బౌలర్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కీలకమైన మ్యాచ్‌ల్లోనే అతన్ని బరిలోకి దించాలి. కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే అతనిపై మరింత ఒత్తిడి పెరుగుతోంది.'అని దినేశ్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం జస్‌ప్రీత్ బుమ్రా రెస్ట్ తీసుకుంటున్నాడు. టీ20 ప్రపంచకప్ విజయానంతరం ఇంటికే పరిమితమైన బుమ్రా.. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌కు కూడా దూరం కానున్నాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌తో బుమ్రా మళ్లీ రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది.

# చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా..





భారత స్టార్ జావెలియన్ త్రోయర్, గోల్డెన్ భాయ్ నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించాడు. అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన తొలి భారత నాన్ క్రికెటర్‌గా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్ 2020లో బంగారు పతకం సాధించి అందరి దృష్టిని ఆకర్షించిన నీరజ్ చోప్రా.. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్ 2024లో రజత పతకం సాధించాడు. దాంతో నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగింది. భారత్‌లో క్రికెటర్ల తర్వాత అత్యంత ఆదరణ కలిగిన క్రీడాకారుడిగా కూడా నీరజ్ చోప్రా తెలిపాడు. ఓ బిజినెస్ వెబ్‌సైట్ లెక్కల ప్రకారం నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ 330 కోట్లు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ రూ.87 కోట్లు పెరగడం విశేషం. ఈ క్రమంలో అతను టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను అధిగమించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన మను భాకర్.. బ్రాండ్ వాల్యూ కూడా బాగానే పెరిగింది. ఇప్పటికే ఆమెను 40 సంస్థలు తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకునేందుకు అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. ఒలింపిక్స్ ముందు ఒక ఎండార్స్ మెంట్‌కు ఏడాదికి రూ. 25 లక్షలు తీసుకునే మను భాకర్.. ప్రస్తుతం రూ. 1.5 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం భారత్‌లో అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన క్రీడాకారుడిగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతని బ్రాండ్ వాల్యూ 227.9 మిలియన్ డాలర్లుగా ఉంది. కోహ్లీ తర్వాత మహేంద్ర సింగ్ ధోనీ 95.8 మిలియన్ డాలర్లు, సచిన్ టెండూల్కర్ 91.3 మిలియన్ డాలర్లు, రోహిత్ శర్మ రూ. 41 మిలియన్ డాలర్లు తర్వాతి స్థానంలో ఉన్నారు. లుసానె డైమండ్ లీగ్ 2024లో నీరజ్ చోప్రా సత్తా చాటాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరి రెండో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్‌లో నీరజ్ చోప్రాకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. అయితే ఈ టోర్నీలోనూ అతని 90 మీటర్ల కల నెరవేరలేదు. గ్రెనెడా జావెలిన్ త్రోయర్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించాడు. జర్మన్ ప్లేయర్ వెబర్ జులియన్ 87.08 మీటర్లతో మూడో స్థానాన్ని పొందాడు. పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్, పాకిస్థాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఈ టోర్నీకి దూరంగా ఉన్నాడు. గాయం కారణంగానే అతను బరిలోకి దిగలేదని తెలుస్తోంది.

# లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలం

## ఆస్ట్రేలియా 212లకు ఆలౌట్

ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి, లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలానికి ఆస్ట్రేలియా 'ఎ' జట్టు బ్యాటర్లు నిలబడలేకపోయారు. భారత 'ఎ' మహిళల జట్టుతో గురువారం మొదలైన ఏకైక అనధికారిక టెస్టులో ఆస్ట్రేలియా 'ఎ' తొలి ఇన్నింగ్స్‌లో 65.5 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మిన్ను మణి 54 పరుగులిచ్చి 5 వికెట్లు... ప్రియా మిశ్రా 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. మరో వికెట్ ఎడంచేతి వాటం స్పిన్నర్ మన్నత్ కశ్యప్ దక్కించుకుంది. ఆసీస్ 'ఎ' జట్టులో ఓపెనర్ జార్జియా వోల్ (71బీ 12 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచింది. మైట్లాన్ బ్రౌన్ (30బీ 2 ఫోర్లు), గ్రేస్ పార్సన్స్ (35బీ 3 ఫోర్లు) రాణించారు. అనంతరం బరిలోకి దిగిన భారత్.. ఆసీస్ కంటే ఘోరంగా 184 పరుగులకే చాపచుట్టేసింది. భారత ఇన్నింగ్స్‌లో శ్వేత సెహ్రావత్ (40బీ 3 ఫోర్లు), తేజల్ హసాబ్నిస్ (32బీ 2 ఫోర్లు) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేట్ పీటర్సన్ ఐదు వికెట్లు తీసి భారత్‌ను దెబ్బకొట్టింది. ప్రస్తుతం ఆసీస్-ఏ 28 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతుంది.

# కేఎల్ రాహుల్ రిటైర్మెంట్‌కు సిద్ధమయ్యాడా?



టీమ్ ఇండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతూ ఉన్నాడు కేఎల్ రాహుల్. వికెట్ కీపర్ గా స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా సేవలు అందిస్తూ ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం బారిన పడి జట్టుకు దూరమైనప్పటినుంచి కూడా రాహుల్ ఇక వికెట్ కీపింగ్ బాధ్యతలు అందుకొని ఎంతో సమర్థవంతంగా ఇక ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అయితే గత కొంతకాలం నుంచి మాత్రం అతను ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడటంతో.. ఇక అతని స్థానంలో మరొకరిని జట్టులోకి తీసుకోవడం చేస్తూ వస్తున్నారు సెలెక్టర్లు. అదే సమయంలో రోహిత్ శర్మ తర్వాత కేఎల్ రాహుల్ ఫ్యూచర్ కెప్టెన్ అవుతాడు అని అందరూ అనుకున్నప్పటికీ.. ఊహించని రీతిలో అతనికి చేదు అనుభవాలు ఎదురవుతూ వస్తున్నాయి. ఇక కెప్టెన్ అవడం కాదు కనీసం జట్టులో చోటు దక్కుతుందా లేదా అనే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే సెలక్టర్లు అతనిపై నమ్మకం ఉంచి జట్టులో చోటు కల్పించినప్పటికీ.. అతను మాత్రం ఇక వరుసగా విఫలం అవుతూ చివరికి జట్టులో స్థానం కోల్పోతూనే ఉన్నాడు. ఇటీవల కేఎల్ రాహుల్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ కాస్త అభిమానులను ఆందోళనకు గురిచేస్తుంది అని చెప్పాలి. ఏకంగా కేఎల్ రాహుల్ ఇంత తక్కువ వయస్సులోనే రిటైర్మెంట్కు సిద్ధమయ్యాడా అంటూ అందరూ చర్చించుకుంటున్నారు అని చెప్పాలి. కోహ్లీ, రోహిత్ తర్వాత ఆ లెవెల్ లో కి వెళ్లిన ఆటగాడిగా గుర్తింపును సంపాదించుకున్న కేఎల్ రాహుల్ మొన్నటికి మొన్న జరిగిన శ్రీలంకతో వన్డే సిరీస్ లో కూడా విఫలమయ్యాడు. దీంతో త్వరలో బంగ్లాదేశ్ లో జరగబోయే సిరీస్ లో అతను ఆడతాడా లేదా అనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయ్. ఇలాంటి సమయంలో ఇక కేఎల్ రాహుల్ ఇంస్టాగ్రామ్ లో పెట్టిన ఒక పోస్ట్ అందరిని ఆలోచింపచేస్తుంది. నిరాశతో కేఎల్ రాహుల్ రిటైర్మెంట్ ఆలోచన ఏమైనా చేశాడా ఏంటి అని అభిమానులు ఆందోళన చెందుతూ ఉన్నారు. ఏం జరగబోతుందో చూడాలి.

# ఆర్‌సీబీ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ!




ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సిద్దమవుతోంది. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఓ అవగాహనకు వచ్చిన ఆర్‌సీబీ.. మెగా వేలంలో అనుసరించాల్సిన ప్రణాళికలను సిద్దం చేసుకుంటోంది. ఆర్‌సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ నేతృత్వంలోని ఆర్‌సీబీ.. అప్‌కమింగ్ సీజన్ కోసం అన్ని విధాల సమాయత్తమవుతోంది. మరోవైపు బీసీసీఐ కూడా మెగా వేలం నిర్వహించడంపై ఫోకస్ పెట్టింది. రిటెన్షన్ పాలసీని రూపొందించే పనిలో నిమగ్నమైన బీసీసీఐ.. ఇప్పటికే 10 ఫ్రాంచైజీల సలహాలు, సూచనలను స్వీకరించింది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం జరిగే అవకాశం ఉంది. మెగా వేలం రూల్స్ ప్రకారం గరిష్టంగా నాలుగు నుంచి ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. అయితే మెగా వేలానికి ముందు ఆర్‌సీబీకి కొత్త కెప్టెన్‌ను ఎంచుకునే పరిస్థితి ఏర్పడింది. విరాట్ కోహ్లీ తర్వాత ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన ఫాఫ్ డుప్లెసిస్‌ను మళ్లీ రిటైన్ చేసుకునే అవకాశం లేదు. మరో మూడేళ్ల వరకు మెగా వేలం జరగదు. ఈ పరిస్థితుల్లో 40 ఏళ్ల వయసున్న ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకొని ఆర్‌సీబీ రిస్క్ చేయలేదు. ఒకవేళ రిటైన్ చేసుకున్న అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయి. వేలంలో ఓ భారత స్టార్ ప్లేయర్‌ను కొనుగోలు చేసి అతన్ని సారథిగా ఎంపిక చేయాలనేది ఆర్‌సీబీ ఆలోచనగా తెలుస్తోంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్‌తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ సారథిగా ఉన్న కేఎల్ రాహుల్‌లను ఆర్‌సీబీ టార్గెట్ చేసినట్లు సమాచారం.

వీరందరి కంటే.. విరాట్ కోహ్లీకి మళ్లీ సారథ్య బాధ్యతలు అప్పగించి.. తద్వారా జట్టుకు అవసరమైన ఆటగాళ్లను కొనుగోలు చేస్తే బాగుంటుందని ఫ్రాంచైజీ ఓనర్లు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మళ్లీ సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు విరాట్ కోహ్లీ సుముఖంగా లేకున్నా.. అతన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆర్‌సీబీ వర్గాలు పేర్కొన్నాయి. జట్టు కోసం ఏదైనా చేసేందుకు విరాట్ కోహ్లీ రెడీగా ఉంటాడు. ఆ కోణంలోనే విరాట్ కోహ్లీని మళ్లీ సారథ్య బాధ్యతలు చేపట్టేలా ఒప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా విరాట్ కోహ్లీ మళ్లీ ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపడితే ఆ జట్టు అభిమానుల సంతోషానికి హద్దే ఉండదు. ఇప్పటికే అభిమానులు.. కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోహ్లీని కోరుతున్నారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న విరాట్ కోహ్లీ.. విశ్రాంతి సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నాడు. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌తో మళ్లీ కోహ్లీ బ్యాట్ పట్టనున్నాడు.

# నేను బాగానే ఉన్నా.. టీమిండియాలోకి మళ్లీ వస్తా!

'ఉమ్రాన్ మాలిక్' గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడుతూ ఫాస్టెస్ట్ బంతిని విసిరిన ఈ 'కశ్మీర్ ఎక్స్‌ప్రెస్' అందరి దృష్టిని ఆకర్షించాడు. 157 కిమీ వేగంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతిని ఉమ్రాన్ సంధించాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 2022లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. 10 వన్డేలు, 8 టీ20లు ఆడిన అతడు గాయాలతో జట్టుకు దూరమయ్యాడు. గాయాల నుంచి కోలుకొని మ్యాచ్‌లకు సిద్ధమయ్యాడు. ఈలోగా డెంగీ బారినపడ్డాడు. డెంగీ నుంచి కూడా కోలుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సెప్టెంబర్ 5 నుంచి దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని టీమ్ సీలో ఉమ్రాన్ మాలిక్ ఆడనున్నాడు. దులీప్ ట్రోఫీకి సిద్ధమవుతున్న ఉమ్రాన్ తాజాగా మాట్లాడుతూ%ా% 'నేను ఇప్పుడు బాగున్నాను. గాయాలు, డెంగీ నుంచి పూర్తిగా కోలుకున్నా. దులీప్ ట్రోఫీపై దృష్టిపెట్టా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నా. తప్పకుండా భారత జట్టులోకి మళ్లీ వస్తా. అందుకు ఈ సీజన్‌ను వినియోగించుకుంటా. దులీప్ ట్రోఫీ మా జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నా' అని చెప్పాడు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News




# మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

## మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.



# బ్లాక్ లో మెరిసి పోతున్న చిన్నారి పెళ్లి కూతురు

హిందీ సీరియల్స్ ద్వారా బాల నటిగా ప్రేక్షకులకు పరిచయం అయిన అవికా గోర్ ప్రస్తుతం హీరోయిన్ గా సినిమాలు చేస్తూ వస్తోంది. హిందీ సీరియల్స్ ను తెలుగు లో డబ్ చేయడం ద్వారా అవికా గోర్ చాలా సంవత్సరాలుగా తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలు. ముఖ్యంగా బాలిక వధు సీరియల్ ను చిన్నారి పెళ్లి కూతురు గా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం జరిగింది. ఆ సీరియల్ ద్వారానే అవికా గోర్ తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయ్యింది. ఆ క్రేజ్ కారణంగానే ఉయ్యాల జంపాల సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకోవడం ద్వారా అవికా గోర్ కి వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే అవికా కొన్ని తప్పుడు ఎంపికల వల్ల నష్ట పోయింది. వరుసగా హిట్స్ పడుతున్న సమయంలో అనూహ్యంగా ఈమె తీసుకున్న నిర్ణయం విమర్శల పాలు అయ్యింది. ముఖ్యంగా హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేయకుంటే బాగుండు అని తాను కూడా స్వయంగా అనుకుని ఉంటుంది. ఆ సినిమాల వల్ల ఆఫర్లు తగ్గి పోయాయి అనే వారు కూడా లేక పోలేదు. అందుకే ఇప్పుడు ఆచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది.  కెరీర్ ఆరంభంలో కాస్త బొద్దుగా, బరువు ఎక్కువగా కనిపించిన అవికా గోర్ ఈ మధ్య కాలంలో మాత్రం చాలా సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఇటీవల ఈమె కొత్త లుక్ చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అవుతున్నారు. సన్నబడ్డ తర్వాత మరింత అందంగా అవికా కనిపిస్తోందని నెటిజన్స్ తో పాటు మీడియా సర్కిల్స్ లోనూ ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అయినప్పటికీ దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఈషా రెబ్బ.. సెల్ఫీలో కిర్రాక్ లుక్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఈషా రెబ్బ. ఈ బ్యూటీ ప్రస్తుతం తన కెరీర్ లో కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. వరంగల్ లో పుట్టి పెరిగిన ఈషా 2012లో "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" చిత్రంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత చిన్న పాత్రలతో కొనసాగుతూ, తన ప్రతిభను మెరుగుపరుచుకుంటూ, పెద్ద సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈషా చేసిన పాత్రలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చాయి. "అంతకుముందు ఆ తర్వాత" సినిమాతో హీరోయిన్ గా తొలి విజయాన్ని అందించింది. ఈ సినిమా తర్వాత చేసిన "బందిపోటు," "దర్శకుడు," "బ్రాండ్ బాబు" వంటి చిత్రాలు ఆమెకు నటిగా మరింత బలమైన స్థానం తీసుకువచ్చాయి. ఎన్టీఆర్ నటించిన "అరవింద సమేత" సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించి తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది.

ఈషా రెబ్బ కేవలం గ్లామర్ పాత్రలతోనే కాకుండా, కథనంలో బలమైన పాత్రలు చేస్తూ, తనను తాను వివిధ కోణాల్లో డిఫరెంట్ గా చూపించుకోవాలని చూస్తోంది. గ్లామర్ పాత్రలు చేసేటప్పుడు కూడా, కేవలం ఆకర్షణకే పరిమితం కాకుండా, వాటిలో కంటెంట్ ఉ ండాలని ఆమె ఆలోచన. అందుకే, చిన్న పాత్రలు అయినా కథలో బలమైన అంశం ఉంటే వెంటనే అంగీకరిస్తుంది.

సోషల్ మీడియా ద్వారా కూడా ఈషా రెబ్బకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అప్పుడప్పుడు తన ఫోటోషూట్ లతో, ప్రత్యేకమైన స్టిల్స్ తో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇటీవల అమ్మడు సెల్ఫీ ఫోటోను షేర్ చేసుకోగా అందులో స్టైల్ తోనే ఫిదా చేసింది. గ్లామర్ ఘాటు పెద్దగా లేకపోయినా అమ్మడు తన ఫ్యాషన్ లుక్ తో బ్యూటీఫుల్ హీరోయిన్ అనిపించుకుంటోంది. ఇక ఈషా చేసిన తాజా సినిమా "మామ మశ్చీంద్ర" అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోయినా, ఆమెపై ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986